జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి శనివారం 19 జూలై 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వేటు పడాల్సిందే



- జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి
- జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ
- ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు.
- కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు
- వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.



అమరావతి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.. టెక్కలి ఇన్ ఛార్జి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు. దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను - మిగతా3లో



## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

- సీఎం సిద్ధూ కీలక నిర్ణయం
- పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.
- నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయి
- ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!

- పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి
- మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి.



## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

- ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.
- దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటా



## ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రూ.323 కోట్లతో రక్షణ నిర్మాణాల విషయాన్ని ఎన్‌డీఆర్‌ఎఫ్ పరిశీలిస్తోంది
- "కాకినాడ ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తిస్తారని విశ్వసిస్తున్నా
- ఏటా కోత వల్ల 12 మీటర్ల వరకు నష్టం వాటిల్లుతోంది.

ఉప్పాడ

కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దీని కోసం ఇప్పటికే కేంద్ర హోంశాఖకు సీఎం ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. - మిగతా3లో

## గ్రీన్ హైడ్రోజన్

# వ్యాలీగా ఏపీ

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు
- మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చా
- గ్లోబల్ వార్నింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది
- 'విద్యుత్ సంస్కరణలని దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.
- సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాను
- ఎనర్జీ తయారీ ఖర్చును ఎలా తగ్గించాలని ఆలోచిస్తున్నాం



అమరావతి

ఏపీని హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించామని.. అందుకు అవసరమైన టెక్నాలజీ మీరు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు దిశానిర్దేశం చేశారు. మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారని తెలిపారు. గ్లోబల్ వార్నింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వ్యాఖ్యానించారు. శుక్రవారం అమరావతి యూనివర్సిటీలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో వివిధ కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం, ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా గ్రీన్ హైడ్రోజన్‌తో విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న - మిగతా3లో

## స్థానిక సంస్థల నిధులు వారికే..

# ప్రభుత్వం వాడుకోదు

- స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తాం
- గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదు
- కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తున్నాయి
- సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది



నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను కేంద్రం పంపనున్నట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి - మిగతా3లో



## 'కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి'

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనియంగా ఉంది
- చంద్రబాబు వంద అబద్ధాలు చెపితే... లోకేష్ 200 అబద్ధాలు చెబుతున్నాడు
- గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని చెప్పిన లోకేష్ ఇప్పుడు అదే మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసం
- వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ

# కవిటంలో తాగునీటి సమస్యకు తక్షణం పరిష్కారం..

ఎమ్మెల్యే పితాని ఆదేశాల మేరకు స్పందించిన టిడిపి నేతలు, అప్పన్నస్వామి శ్రీనివాస్ తదితర శ్రేణులు
గ్రామ సర్పంచి సిహెచ్ పూర్ణిమ, కార్యదర్శి కృష్ణవేణి క్షేత్రస్థాయి పరిశీలన స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు సమస్యను వెల్లడించిన టిడిపి నేతలు స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాలతో తాగునీటి సమస్య పరిష్కారానికి టిడిపి నేతలు కృషి
స్థానిక ఎమ్మెల్యే పితాని, సర్పంచి పూర్ణిమ, కార్యదర్శి కృష్ణవేణి,టిడిపి నేతల కృషికి హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), పోడూరు జూలై -18:** పోడూరు మండలం కవిటం గ్రామ శివారు నల్ల వెంకయ్య చెరువులో ఆకస్మికంగా ఏర్పడిన తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తక్షణ స్పందించి ప్రజలకు సకాలంలో తాగునీటిని అందించారు. స్థానిక లాకు, నల్ల వెంకయ్య చెరువు ప్రాంతంలో పైపులైన్ల రిపేరు నిమిత్తం గత రెండు రోజులుగా పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సమస్య ఎదురయ్యింది. దీంతో ప్రజల తాగునీటి సమస్యను గుర్తించి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి నేతృత్వంలో సమస్య పరిష్కారానికి కృషి జరిపారు. గ్రామ సర్పంచి సిహెచ్ పూర్ణిమ, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రజల అవసరతను గుర్తించారు. ఈ తాగునీటి సమస్య పట్ల కొందరు ఆందోళన కూడా చేపట్టడంతో స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సమాచారం అందుకొని వెంటనే స్పందించారు. దీంతో ఎమ్మెల్యే పితాని ఆదేశాల మేరకు వెంటనే అప్పన్నస్వామి తదితరులు సంబంధిత గ్రామపంచాయతీ రక్షిత మంచినీటి పథకం అధికారులతో మాట్లాడి పాలకొల్లు మరియు జగన్నాధపురం గ్రామాల నుంచి నాలుగు మంచినీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటిని ఇంటింటికి సరఫరా చేశారు. దీంతో ప్రజలు ఈరోజు సాయంత్రం సమృద్ధిగా తాగునీటితో పాటు వారి అవసరాలకు కూడా తగిన నీటిని నిల్వ చేసుకున్నారు. ఈరోజు ఉదయం వేళ తాగునీరు అందక విలవిలలాడిన గ్రామస్తులు సాయంత్రం పూట కూటమి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలతో మంచినీటి సమస్య తీరిందని లాకు మరియు నల్ల వెంకయ్య చెరువు ప్రాంత ప్రజలు పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగు నీరు
గ్రామంలో ముమ్మరంగా సీసీ రోడ్లు
డ్రైనేజీ ల నిర్మాణాలకు చర్యలు
కూటమి తోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యం
అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తింపు
రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామాలుగా అభివృద్ధి పరిచేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామంలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు జరిగేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు పొందూరు మండలం తాడివలస పంచాయతీలో జలజీవన్ మిషన్ నిధులతో 91 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఇంటింటికీ కొళాయిల ద్వారా మంచినీరు అందించేందుకు మంచినీటి వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.వీటితో పాటు గంగ్రేడు గ్రామంలో రూ. 34. 75 లక్షల నిధులతో సీసీ రోడ్లు , డ్రైనేజీ ,లత్సయ్య పేట లో గ్రామంలో రూ . 45 లక్షల నిధులతో సీసీ రోడ్లు లకు ఆయన శంకుస్థాపన చేశారు.సర్పంచ్ తమ్మినేని మణెమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల విగ్రహాలను ఆయన ప్రారంభించారు.వీటితో పాటు 17 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న పలు జనరంజిక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.సంక్షేమ పథకాలు అందుతున్న విధానం పై ఆయన ఆరా తీశారు. అర్హతే ప్రామాణికంగా సాంకేతిక,వివక్ష పరమైన సమస్యలు తొలగించి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గ్రామాలలో ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేయడానికి, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించడానికి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ఎంత గానో తోడ్పడుతుందన్నారు.ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ ప్రగతి పథంలో పరుగులు తీసేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తూ ప్రతీ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా మార్చడమే తన అభిమతమన్నారు.రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమపాలలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, పి. ఏ .సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ , ,పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ కింజరాపు వెంకట రమణ , చింతాడ వాసు దేవ రావు ,తమ్మినేని శ్రీను, వెంకటరావు ,మాజీ సర్పంచ్ లక్ష్మణ,ఆర్. డబల్యూ.ఎస్ డి.ఈ ఏ .వి.పి సుబ్బలక్ష్మి , జె.ఈ ఎం.వి.కె నాయుడు ,పి.ఆర్ డిపార్ట్మెంట్ సిబ్బంది,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,ఎంపిడిఓ మన్మథ రావు,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , హౌసింగ్ ఏ.ఈ బాబూ రావు ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# వీరబల్లి అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు

3 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం



**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 18** అన్నమయ్య జిల్లా సానిపాయ సమీపంలోని వీరబల్లి అటవీ ప్రాంతంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు మూడు ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ. పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ స్థానిక ఎఫ్ బీఓ అనిల్ కుమార్ తో కలసి వీరబల్లి ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేస్తుండగా అయ్యలవారి పల్లి వద్ద ఒక వ్యక్తి మోటారు సైకిల్ తో నిలబడి ఉన్నాడు. అతన్ని సమీపించడంతో అతను మోటారు సైకిల్ వదిలి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు అతన్ని పట్టుకుని, అతని వద్ద నుంచి మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అతనిని తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతనిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బాబు

తూర్పాలెం పార్టీ క్యాంపు కార్యాలయము నందు
బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం.



**పోడూరు, జులై 18,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం వైసీపీ కార్యాలంలో శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ను రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ ముదునూరి మురళీకృష్ణరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, నియోజకవర్గ పార్టీ పరిశీలకు ఖండవల్లి వాసు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు,కర్రీ సుభాషిని, పోతుమూడిరామచంద్రరావు ,దంపన పోయిన బాబురావు, చింతపల్లి గురు ప్రసాద్, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గూడూరి దేవేంద్రుడు పిల్లి నాగన్న,జక్కం శెట్టి చంటి, మెల్లిమెల్లి బాపిరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా శ్రీరంగన్నాధరాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని, మాట నిలబెట్టుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలు అమలుచేయడంలో ప్రజలను మోసంచేసారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నందిగామ ఏఎంసీ చైర్మన్ గా బిజెపి కార్యకర్త పిట్టల శ్రీదేవి

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు ధన్యవాదాలు తెలిపిన పిట్టల శ్రీదేవి.



**నందిగామ, జూలై 18 (ప్రజాజ్యోతి)** నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్ గా నియమితులైన పిట్టల శ్రీదేవి..శ్రీదేవి నిన్నటి వరకు ఈమె కేవలం ఆర్ఎస్ఎస్ కార్యకర్త. అంతే కాకుండా బిజెపి సానుభూతిపరులు. ఈమె కంచికచర్ల రైతు బజార్లో ఉన్న ఒక షాపును అద్దెకు తీసుకుని తాను వ్యాపారం నిర్వహిస్తూ ఆర్ఎస్ ఎస్ మరియు బిజెపి పార్టీ గురించి ప్రజల్లోకి వెళ్లే విధంగా తాను పార్టీ విధి, విధానాలను ప్రచారం చేస్తూ ఉన్న చిన్న కార్యకర్త మరియు ఒక బీసీ మహిళ. ఆమె గురించి చెప్పాలంటే ఎంత చెప్పినా తక్కువే, ఈరోజు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, కూటమిలో ఉన్న జనసేన పార్టీలలో కూడా ఇలాంటి అవకాశాలు రావడం అసలు జరగదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే కేవలం కమ్మవారికి మాత్రమే అధిక ప్రాధాన్యత, అలాగే వైసిపి అధికారంలో ఉంటే కేవలం రెడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారిని మాత్రమే ప్రోత్సహిస్తూ ఆర్థికంగా బలపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. గతంలో వైసిపి ప్రభుత్వం లో,ఇప్పటికీ కూటమి ప్రభుత్వం లో జరుగుతున్న రాజకీయాలు కూడా ఇలాంటివే. కానీ జాతీయ పార్టీ బిజెపి ఒక బీసీ మహిళలకు తక్కువ కాలంలోనే ఇలాంటి పదవి రావడం చాలా అరుదైన విషయం. అది కేవలం బిజెపి తోనే సాధ్యమని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

## ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిది:

డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 18** రామాపురం మండలం హాసనపురం గ్రామం చెందిన వసంత జయచంద్ర రెడ్డి అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స పొంది ఉన్నారు వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన 70 వేల రూపాయలు చెక్కును వారి గ్రామ నాయకులు సమక్షంలో వారికీ అందించడం జరిగింది చెక్కు అందుకున్న వీరు గౌరవ మంత్రివర్యులను మరియు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పట్టణ మహిళల అభివృద్ధికి కృషి చేయాలి:

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ
ప్లాస్టిక్ నిర్మూలనపై కఠిన చర్యలకు సూచన



**బాపట్ల జూలై 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ,మెప్మా ఆధ్వర్యంలో బాపట్ల మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అధ్యక్షత వహించారు. సమావేశానికి ముందు మెప్మా ద్వారా రుణం పొందిన ఓ ఆటోను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డ్వాక్రా గ్రూప్ లీడర్లు రిసోర్స్ పర్సన్లతో కలిసి మహిళలపై ఆర్థిక భారం వేయకుండా వారి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. 24వ వార్డులో జరిగిన అవకతవకలపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ప్లాస్టిక్ నిర్మూలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, సిటీ మిషన్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, డీఆర్డీపీ శ్రీనివాసరావు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## వై.యన్. బి.యిడి కళాశాలలో ముగిసిన టి యల్ యం.



**పోడూరు, జులై 18,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక శ్రీ వై.యన్. బి.యిడి కళాశాలలో రెండు రోజుల టి యల్ యం (బోధనోపకరణాల కార్యశాల ) వర్క్‌షాప్ నిర్వహించబడిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా పిట్టా శాంతి అన్నారు. శుక్రవారం శాంతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా వై.యన్ బి.యిడి కళాశాల కరస్పాండెంట్ కానూరి స్వామినాయుడు, ఆత్మీయ అతిధులుగా వై.యన్ కళాశాల ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురాం,డీన్ డా గంధం శ్రీరామకృష్ణ హాజరయ్యారు.ఈసందర్భంగా స్వామినాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యావిధానం లో నాణ్యమైన విద్య కొరవడిందని కాబోయే గురువులైన మీవంటి వారిద్వారా మంచి విద్య అందించబడాలన్నారు.బోధనోపకరణాల ద్వారా విద్యాబోధన జరిగినట్లయితే విద్యార్థులు శారీరక, మానసికవికాసాన్ని పొందుతారన్నారు. విద్యార్థులు చదువును ఎలా నేర్చుకోవాలి,గురువులు ఎలా బోధించాలి, ఒకరినొకరు ఎలా గౌరవించుకోవాలో తెలుసుకుంటే చదువు యొక్క సార్ధకత నెరవేరినట్లేనన్నారు.ప్రాచీన కాలంలో ఏ పుస్తకాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగినప్పుడు సమాజంలో గౌరవమర్యాదలు తారా స్థాయిలో ఉండేవని,నేడు శాస్త్రసాంకేతిక రంగాలను శాసించే స్థాయికి మనిషి ఎదిగినప్పుడు మానవతా విలువలు లోపిస్తున్నాయని ఇటువంటి లోపాలను సరిచేయవలసిన బాధ్యత గురువులపై ఉందన్నారు.ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురాం మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు సమాజానికి విద్యతో పాటు వినయం,సంస్కారం నేర్పినప్పుడే జీవితాలకు అర్ధం పరమార్ధం లభిస్తుందన్నారు.డీన్ డా గంధం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు నిరంతరం సాధన,వృత్తి పట్ల అంకితభావం కలిగిఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేసారు.అనంతరం అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు అతిధులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముత్యాల కళ్యాణ్ అధ్యాపకులు జి రాధ ,సి హెచ్ రుద్రమదేవి ,సి హెచ్ వరలక్ష్మి అధ్యాపకేతర సిబ్బంది ప్రసాద్, ధనుంజయ,శ్రీనివాస్, పార్వతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్భాటపు ప్రకటనలు తప్ప ప్రభుత్వ భూముల పరిరక్షణలో కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యం





## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు విమర్శ

**బద్వేల్ జూలై 18 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానివి కేవలం ఆర్భాటపు ప్రకటనలకే పరిమితమయ్యాయని, ఆచరణలో మాత్రం శూన్యమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు గారు ఘాటుగా విమర్శించారు. శుక్రవారం ఉదయం గోపవరం మండలంలోని సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న 15 57 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని స్థానిక బద్వేల్ నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని, వేలాది ఎకరాలు ఫ్రీ హెూల్డ్ భూములు అక్రమ ఆన్లైన్ చేయించుకున్నారని విమర్శలు గుప్పిస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకుని గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు చొప్పున అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తానని మాయ మాటలు చెప్పి నేటికి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా అక్కడక్కడ కంటి తుడుపు చర్యలు మినహా సాధించింది ఏమీలేదని వారు ఘాటుగా విమర్శించారు. బద్వేలు నియోజకవర్గంలో ఒకవైపు నిజమైన అర్హులైన పేదలకు ఎక్కడ జానెడు ఖాళీ స్థలం లేదన్నట్లుగా కొండతిప్పలమీద ఇంటి స్థలాలు కేటాయించారని, మరోవైపు 30 వేల ఎకరాల పైబడి ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని చెప్పడం రెవిన్యూ అధికారులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో అందరికీ అర్థం అవుతున్నదని వారు విమర్శించారు. కొండతిప్పల మీదికి తాము ఎక్కలేము మహాప్రభో అంటూ బద్వేల్ పట్టణంలోని సుమారు వెయ్యి మంది పైబడి లబ్ధిదారులు తమ పట్టాలను ఆయా సచివాలయాలలో తిరిగి ఇచ్చేసారని మరియు సెంచరీ పరిశ్రమలో ఉపాధి కోసం వచ్చిన గోపవరం మండలం బద్వేల్ పట్టణంలోని అర్హులైన వారందరికీ సర్వేనెంబర్ 15 57 లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రాజెక్టు కాలనీ కోఆపరేటివ్ సొసైటీ భూములను ఏపీఐఐసీ కి కేటాయించి భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ప్రత్యామ్నాయంగా కేటాయించిన భూములలో చాలా అవకతవకలు జరిగాయని, చాలామంది బినామీ పేర్లతో భూములు పొందినట్లు సమాచారం ఉన్నదని దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బినామీలను గుర్తించి వారిపై మరియు వారికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుని తక్షణమే బినామీ భూములను స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్, బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్ రాజు జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య అనిల్ మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు బాబు, విజయరావు, చంగల్ రాయుడు నారాయణ జయరామరాజు చంద్రపాల్ గంట మహబూబ్ బాషా జయపాల్ పాండు పార్టీ నాయకులు గుర్రప్ప సామ్సన్ దైవధీనం పోలయ్య సామ్యేలు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మరియు దోమల నివారణ గురించి విద్యార్థులకు అవగాహన



**కలసపాడు ప్రజా జ్యోతి (జూలై 18)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కలసపాడు లో ,మరియూ కస్తూర్బా గాంధీ పెండ్లిమర్రి లో , బాలికలు హై స్కూల్ మరియూ కాలేజీ యందు,టి. నరసింహా రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీసర్,ఈ నెలలో జరుగుతున్న డెంగ్యూ మసోత్స వము గురించి, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు గురించి, దోమ కాటు వల్ల, కలుగు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే,ప్రజల అందరి భాగస్వామ్యం తో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులనునివారించ గలమని తెలియచేసారు, స్థానిక వైద్యాధి కారి, శ్రీమతి, సౌజన్య ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, ఎటువంటి జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకొని మందులు వాడాలని, అన్ని వసతులు మా దగ్గరే వున్నాయని, ఆర్ఎంపి డాక్టర్స్ దగ్గరికి పోవద్దని, తెలియచేశారు,.విద్యార్థులు చేజాతీయ కీటక జానీత వ్యాధులపై ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం పాటిస్తే, దోమలను, అదుపుచేయవచ్చు అని తెలిపారు. , ప్రతి ఒక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఎటువంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలసపాడు వచ్చి గానీ లేక సిహెచ్సి పోరుమామిళ్ల లో గానీ రక్త పరీక్షలు చేయించుకోవాలని, అన్ని రకాల మందులు మా దగ్గరే వున్నాయని అన్ని కూడ ఉచితమని ప్రజలకు తెలియ చేశారు,ఈ కార్యక్రమం లో వైద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి,రెడ్డి జ్యోతి, ఏఎన్ఎం శ్రీమతి వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, ఎంరామతీర్థం, ఎం ఎల్ హెచ్ బి చంద్ర కళ, ఇంగ్లీష్ లెక్చరర్, బేబీ సరోజ, అకౌంటెంట్, విజయలక్ష్మి, ఉపాధ్యాయునిలు, కలసపాడు ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, కళాశాల ఉపాధ్యాయ నీయులు విద్యార్థినులు పేరెంట్స్, పాల్గొన్నారు.

# త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న కవిటం లాక్ ప్రజలు.

గ్రామసర్పంచ్ కి చెప్పినా పట్టించుకోని వైనం.
పెద్ద ఎత్తున కాళీ బిందులతో రోడెక్కి ధర్నా నిర్వహించి నిరసన తెలుపుతున్న మహిళలు, పురుషులు.
భారీగా నెలకొన్న ట్రాఫిక్. ట్రాఫిక్ ను క్లియర్ చేసిన పోలీస్ సిబ్బంది. 4రోజులనుండి త్రాగునీరు లేక అల్లాడుతున్న కవిటం లాక్ ప్రజలు.





**పోడూరు, జులై 18,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం లాకు లో నల్ల వెంకన్న చెరువు కాలనీ వాసులకు దాదాపుగా నాలుగు రోజుల నుండి తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతూ తమన్ నిరసన వెళ్లబుచ్చుతున్న మహిళలు. శుక్రవారం కాళీ బిందువులతో రాస్తారోకో నిర్వహించి కవిటం వంతెన వద్ద పాలకొల్లు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పై కూర్చొని మహిళలు, పురుషులు పెద్దఎత్తున పాల్గొని ధర్నా నిర్వహించి, గ్రామస్తులు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామంటూ ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.కవిటం నాలుగు కూడలి సెంటర్లో ఖాళీ బిందెలతో కాలనీవాసులు నిరసన తెలిపి ధర్నా చేయడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ తో భారీ వాహనాలు స్తంభించడం తో వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుకు గురైన్నారు.ఈసందర్బంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత నాలుగు రోజులనుండి త్రాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామ సర్పంచ్ చిట్టిగుళ్ల పూర్ణిమ కి మాసమస్య చెప్పుకున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి జలాలు ఉప్పొంగుతున్న గ్రామాలలో త్రాగు నీరులేక నీటి కటకట ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. త్రాగడానికి కాలనీ వాసులకు కనీసం ట్యాంకుల ద్వారా అయినా నీటి సరఫరా చేయమని వేడుకుంటున్నా అధికారులు స్పందించడం లేదని వాపోయారు. తప్పని పరిస్థితుల్లో ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి వచ్చింది అంటూ గ్రామస్తులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించి వెంటనే త్రాగునీరు సరఫరా చేయాలని లాక్ ప్రజలు కోరారు. ఈకార్యక్రమంలో కవిటం లాక్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ పాఠశాలల పరిస్థితి దయనీయం

డెప్యూటీ ఇ.వో విజయకుమారి



**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలంలో తొమ్మిది మోడల్ ప్రైమరీ పాఠశాలలల్లో 45 లోపు విద్యార్థుల సంఖ్య ఉండడం శోచనీయమని శ్రీకాకుళం ఉపవిద్యాశాఖాధికారిణి ఆర్.విజయకుమారి అసహనం వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు.ఈ పాఠశాలల్లో నిబంధనల మేరకు కచ్చితంగా కనీసం 45మంది విద్యార్థుల సంఖ్య ఉండాలన్నారు.ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే విద్యా ప్రమాణాలను పెంచేందుకు సమైక్యంగా కృషిచేయాలని, నైతిక విలువలను పెంపొందించేందుకు గాను విద్యార్థులలో గుణాత్మకమైన మార్పులు తీసుకొనిరావాలని డెప్యూటీ ఈవో విజయకుమారి కోరారు. రెండో నెంబర్ పాఠశాల పునరుద్ధరణ ఒకప్పుడు విద్యా చరిత్రలో సముచిత స్థానం పొందిన స్థానిక రెండో నెంబర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పునరుద్ధరించినట్టు ఎం.ఇ.వోలు జి.శ్రీరాములు ,పి.రాజారావు డెప్యూటీ ఈవోకు నివేదించారు. మూడో నెంబర్ ప్రాథమిక పాఠశాలలోని 3,4,5తరగతులను నాలుగో నెంబర్ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేసినట్టు పేర్కొన్నారు.చివరిగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డెప్యూటీ ఈవో సందర్శించారు. సిలబస్,కిట్ల పంపిణీ విద్యార్థుల నమోదులు తదితర అంశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.వాగ్దేవితో చర్చించారు.

## మల్ రెడ్డినిపరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 18** రామాపురంమండలం నల్లగుట్టపల్లె కు చెందిన సూరం వెంకట సుబ్బారెడ్డి మామ మల్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది కడప లో విశ్రాంతి పొందుచున్నారు. శుక్రవారం కడప లో మల్ రెడ్డి ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్తితులనడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్య వంతుడవ్వాలని ఆకాంక్షించారు.

## చింతకుంటపల్లి ప్రజలుకు తాగునీరు అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

దగ్గరుండి పర్యవేక్షించిన యువ నాయకులు మదన్ మోహన్



**లక్కిరెడ్డిపల్లి జులై 18 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో చింతకుంటపల్లె లో త్రాగునీరుతో ఇబ్బంది పడుతుంటే స్థానిక మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి నూతన బోరుకు శ్రీకారం చుట్టి చింతకుంట పల్లె ప్రజలకు త్రాగు నీరు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి ప్రచార కార్యకర్త యనమల విశ్వనాథ్ రాంప్రసాద్ రెడ్డికి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మౌర్యా రెడ్డికి రాహుల్ రెడ్డికి చింతకుంటపల్లె ప్రజలు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు దగ్గరుండి పర్యవేక్షించి యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటాను ఏ సమయంలో అయినా మీకు సమస్య ఉంటే నాకు ఫోను ద్వారా తెలియజేయండి బోర్ లో నీరు పొంగి పోవడం చూసి చింతకుంట పల్లె ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు స్కూల్ చైర్మన్ బాబు బిజెపి కృష్ణయ్య నాగరాజ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా

పొట్టా.రామారావు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 18** పోలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పొట్టా.రామారావు ని నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కి,ఆయన నియామానికి సహకరించిన, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కర్ చైర్మన్ బోరగం. శ్రీనివాస్ కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం. వెంకటేశ్వరావు కీ ,కూటమి నాయకులకు ధన్యవాదములు తెలియజేసారు.

## ప్రభుత్వాసుపత్రికి పోయే రోడ్డు నరకతుల్యం




**కంచికచర్ల, జూలై 18 (ప్రజాజ్యోతి)** కంచికచర్ల నుండి గొట్టుముక్కల పోయే రోడ్డు కంచికచర్ల శివారులో ఉన్న డివిఆర్ మోడల్ కాలనీ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రోడ్డు రోగులకు దుర్భేద్యంగా ఉంది. ఈ రోడ్డు వెంట గొట్టుముక్కల కు వెళ్తున్న అధికారులకు తెలిసినప్పటికీ మిన్నకుంటున్నారు. ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మండల స్థాయి అధికారులు ఈ మధ్య డివిఆర్ మోడల్ కాలనీ వచ్చినప్పటికీ కూడా ఈ విషయం తెలియకపోవడం, గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులకు కూడా ఈ విషయం తెలిసినా కూడా దానిపై దృష్టి సారించక పోవడం దురదృష్టకరం. ఈ విషయంపై ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, స్థానిక నాయకులు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి గొట్టుముక్కల రోడ్డు నుండి నేషనల్ హైవే 65 వరకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రోడ్డును ఆస్పత్రికి వెళ్లి రోగులకు ఇబ్బంది లేకుండా సరైన రీతిలో నిర్మించ వలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అన్నదానం మహా పుణ్యకారం రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 18** ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సిబ్యాల గ్రామం బలిజిపల్లి వాస్తవ్యులు కీ:శే: గుగ్గిళ్ళ వెంకటరమణ గారి 2 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు గంగాధర్,వెంకటేష్ ల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలిపారు.అనంతరం దాతలు గంగాధర్, వెంకటేష్ మాట్లాడుతూ ఈరోజు మా తండ్రి కీ.శే.గుగ్గిళ్ళ వెంకటరమణ గారి 2 వ వర్ధంతి సందర్భంగా మా తండ్రి గారి జ్ఞాపకార్థంగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,దాత కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లలో పేద ప్రజల కడుపు నింపుతున్న అన్నదాత

ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు గారు
రాయచోటి నందుగల రెండు అన్నా క్యాంటీన్లలో
ఉచితంగా మూడు పూటలా పేదవారికి కడుపు
నింపుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు
గత వైసిపి ప్రభుత్వం లో అన్న క్యాంటీన్ లను
మూసివేసి పేదవారి నోటి దగ్గర ఉన్న కూడును
తీసివేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
గాజుల ఖాదర్ బాషాతెలుగుదేశం పార్టీ రాష్ట్ర
కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 18** గత ప్రభుత్వంలో పేదవారి నోటి దగ్గర ఉన్న కూడును జగన్మోహన్ రెడ్డి గారు తీసివేశారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు రాయచోటి నందుల అన్నా క్యాంటీన్ ల వద్దకు స్వయానా ఆయన వెళ్లి భోజనం చేస్తున్న వారిని అడుగగా వారి నోటి నుండా గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మరియు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారికి వారి గుండెల్లో నుండి ఆశీర్వాదాలు ఇచ్చారని మా కడుపు నింపుతున్న చంద్రబాబు నాయుడు గారు రాంప్రసాద్ రెడ్డి గారు చల్లగా నిండు నూరేళ్లు ఉండాలని దీవించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారు గ్రామీణ ప్రాంతాల నుండి కూలి పనులు చేసుకునేందుకు పట్టణాలకు వస్తారని వారు ఉదయం ఐదు రూపాయలకు మధ్యాహ్నం ఐదు రూపాయలకు రాత్రి ఐదు రూపాయలకు మొత్తం 15 రూపాయలకే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ నందు రుచికరమైన భోజనాన్ని తింటున్నారని వారు బయట హొటల్స్ నందు భోజనం చేయాలంటే ఉదయం 50 రూపాయలు మధ్యాహ్నం రూపాయలు రాత్రి నూరు రూపాయలు మొత్తం 250 రూపాయలు ఖర్చు అవుతుందని వారికి కూలి 500 రూపాయలు వస్తే దానిలో భోజనానికి 250రూపాయలు పోయి 250 రూపాయలు మిగులుతుంది అని వారి యొక్క సంసారం సాగాలంటే కష్టంగా ఉండేదని ఇప్పుడు చంద్రబాబు గారి ప్రభుత్వంలో కేవలం 15 రూపాయలు పోయి 485 రూపాయలు తో వారు హాయిగా ఉన్నారని తెలిపారు రాయచోటి నందు 15 రూపాయలు కూడా లేకుండా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తానే సొంతంగా ప్రతిరోజు రెండు అన్నా క్యాంటీన్లలో సుమారుగా ప్రతిరోజు 1500 మందికి ఉచితంగా భోజనం అందిస్తున్నారని తెలిపారు భోజనం చేస్తున్న ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు గారికి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారికి అన్నదాతలు చల్లగా ఉండాలని దీవెనలు అందిస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా

# ప్రాజెక్టులు పూర్తి చేయడం టీడీపీ ప్రభుత్వానికి పరమావధి

వైసీపీ వాళ్లకు పబ్లిసిటీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 18** చంద్రబాబు చేతలకు, జగన్ మాటలు మాటలకు చాలా తేడా ఉందిచంద్రబాబు అంటే ప్రణాళికతో, బడ్జెట్‌తో క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించే ఉద్యమం నేత.జగన్ అంటే అభివృద్ధి పేరుతో అప్పుల బాట చూపించే భూతం.రాయలసీమ రైతన్నకు నీళ్లు ఇవ్వడం అనేది ఫోటోకి ఫోజు ఇవ్వడం కాదు. అది దృఢ సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులను సక్రమంగా నడిపే నాయకత్వం కావాలి వాస్తవాలు చెబితే, గతంలో హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు స్థాయిని తీసుకొచ్చిన నాయకుడు చంద్రబాబే. 1998లో తాగునీటి ప్రాజెక్టుగా రూపురేఖలు ఇచ్చినా, వ్యూహపరంగా సీమకు పునాది వేసింది టీడీపీ ప్రభుత్వమే.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్ చెప్పే 40 వేల కోట్ల ప్రాజెక్టులేమైనా మట్టిపనుల మధ్యే ఉన్నాయనుకున్నారారాష్ట్రం అప్పుల లోతుల్లో కొట్టుమిట్టాడుతుంటే, రాయలసీమలో నేరుగా సాగునీటికి ఉపయోగపడే ఒక్క అర్థవంతమైన ప్రాజెక్ట్‌ను కూడా పూర్తి చేయలేదు హంద్రీనీవా వర్కులు నిలిచిపోయాయి, కాలువలు చీలిపోయాయి. పోలవరానికి నీరు పట్టే ముందు.. బ్యాలెన్స్ వర్క్ ఎక్కడో మాయం అయ్యాయి వైసీపీ హయాంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నెలల తరబడి పనులు నిలిచిపోయినదే నిజం వైసీపీ హయాంలో ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, మల్టీ మీడియా గిమిక్కులు ప్రజలపై ప్రయోగించారు జగన్ గారి హయాంలో పబ్లిసిటీ ఎక్కువ పనితీరు తక్కువ కర్నూలు నుంచి హైకోర్టును తరలించడమే అసలైన ద్రోహం కడప, అనంతపురం మెడికల్ కాలేజీల పనులు ఆపడం నిజం కదా అమరావతిని “రాళ్ల నగరం” అంటూనే, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని వైసిపి నేతలు అడ్డుకుంటున్నారు.జగన్ ఒకటి గుర్తు పెట్టుకోవాలి ప్రజలు తప్పు మర్చిపోతారు కానీ ద్రోహాన్ని క్షమించరు! అందుకే ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇప్పటికైనా వైసీపీ నేతలు మేలుకోండి.సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపునివ్వండిపాత ప్రభుత్వాల పనులకు మీ పేరు వేసుకునే తంతు మానండిహంద్రీనీవా పేరు చెప్పాలంటేనిజంగా ఆ ప్రాజెక్టుపై కనీస గౌరవం ఉండాలి ప్రజలు చూసేది ఫొటోలో నీటి ప్రవంతి కాదు, పొలాల్లో పచ్చటి పంటని.!




# అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ..

**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 18** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఎస్పీ.శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయడమే ధ్యేయంగా వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు.జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు... ముఖ్యమైన రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని...సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేసిన పోలీసులు అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు..ప్రజల భద్రత దృష్ట్యా.. ప్రతిరోజు వాహనాల తనిఖీలు.అన్నమయ్య జిల్లా పోలీసు అధికారులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ మొదలైనవి) మీ దగ్గర ఉంచుకోవాలి. వాహనాల తనిఖీల సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి.మీ సహకారం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడుతుంది మరియు చట్టబద్ధమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.



# ఎన్నికల హామీలు.. మోసపు మాటలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

వైసీపీకి అధికారం ఉన్నా.. లేకున్నా ప్రజల పక్షమే పోరాటం
కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదు
పేదవాడు కనిపిస్తే అన్నం పెట్టే అధినేత జగన్మోహన్ రెడ్డి
గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆచంట నియోజకవర్గంలో
కార్యకర్త అవినీతి చేశాడన్న మచ్చలేదు
ఇసుక, మట్టి దోపిడి, మద్యం, అవినీతి
నియోజవర్గంలో మితిమిరాయి
వైసీపీలో సంస్థాగతంగా కార్యకర్తలు
బలోపేతం కావాల్సిన అవసరం ఉంది
పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలి
హద్దు మీరితే సస్పెండ్ తప్పదు



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), పోడూరు జూలై 18 :** ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు.. కూటమి నాయకుల మోసపు మాటలను ప్రజల్లోనికి తీసుకువెళ్లి చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం వైసీపీ పార్టీ కార్యాలయంలో ‘బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ’ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ ముదునూరి మురళీకృష్ణరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ నియోజకవర్గ పార్టీ పరిశీలకు ఖండవల్లి వాసు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు కర్రీ సుభాషిని సుంకర సీతారాం తదితరులు మాట్లాడారు. వైసిపి అధికార ఉన్న లేకున్నా ప్రజల పక్షమే పోరాటం చేస్తుంది అన్నారు. వైసిపి గత ఐదేళ్ల పరిపాలనలో సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ఘనత దేశంలోనే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మహిళకు భద్రత లేకుండా పోయిందని, మహిళలు పిల్లలపై అత్యాచారాలు అగత్యాలు పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అనడానికి నిదర్శనం దిశ చట్టాన్ని అమలు చేయకపోవడమే అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక దోపిడీ, మద్యం మాఫియా, అక్రమ కేసులు, దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అసత్య ఆరోపణలు చేశారన్నారు. అధికారంలో ఉన్న తట్ట ఇసుక వినియోగించుకోలేదని ఇసుకను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది నేనేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇసుక దోపిడీ, అక్రమ మద్యం అమ్మకాలు, అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలు మితిమీర ఇ అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ప్రచారకర్తలపై 4,500 కేసులు పెట్టారని స్పష్టం చేశారు. దేవుడు కనిపిస్తే దణ్ణం పెట్టకపోయినా పేదవాడు కనిపిస్తే అన్నం పెట్టాలన్నదే జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమని అన్నారు. వైసీపీ పాలనలో నాయకులు కార్యకర్తలు అవినీతి చేశారన్న మచ్చ ఆచంట నియోజకవర్గంలో మచ్చ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఐకమత్యంగా సైనికులు వలే మంచి చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని, నిబంధనలు అధిగమిస్తే ఎంతటి వారైనా సస్పెండ్ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యపరిచి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరిచి ఎన్నికల హామీలను అమలు ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు పోతుమూడి రామచంద్రరావు దంపన పోయిన బాబురావు చింతపల్లి గురు ప్రసాద్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గూడూరి దేవేంద్రుడు, పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, మెల్లిమెల్లి బాపిరెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి మార్కెట్ చైర్మన్



**చిన్నమండెం ప్రజా జ్యోతి జూలై 18** చిన్నమండెం మండలం బోరేడ్డి గారిపల్లి లోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగ్రామం నందు నూతనంగా రాయచోటి మార్కెట్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రివర్యులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే దుశ్యాలవాతో, గజమాలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ పార్టీ లో కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని అన్నారు.

## ఇంటింటి ప్రచారంలో ప్రజల హృదయాలు గెలుస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎన్ఎన్ పట్నంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కాకినాడ జూలై 18 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి మండలానికి చెందిన ఎన్ఎన్ పట్నం గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఎన్నికల తర్వాత మా ఊరికి వచ్చిందే మీరే అంటూ పలువురు మహిళలు ఆప్యాయంగా హత్తుకున్నారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ప్రజలు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికంగా తాగునీటి సమస్యలపై ప్రజలు చెప్పగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా మంత్రి మండిపల్లి కుటుంబ సభ్యులు ఇచ్చే విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విందు కార్యక్రమానికి వచ్చే అధికారులు ప్రజలు అభిమానుల
భోజనాల వసతి కోసం స్థలాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి



**చిన్నమండెం ప్రజా జ్యోతి జూలై 18** 20 వ తేదీన అనగా ఆదివారం రోజు చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఇచ్చే విందు కార్యక్రమం కోసం స్థలమును పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పి వంటలు చేసేందుకు మరియు వచ్చే నాయకులకు వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు..

## అన్నవరం పోలీసుల చేతిలో మోటార్ సైకిల్ దొంగలు అరెస్టు

రెండు లక్షల విలువైన నాలుగు
ద్విచక్ర వాహనాలు స్వాధీనం






**అన్నవరం జూలై 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న మోటార్ సైకిల్ దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు కీలకంగా ముగ్గురు జువైనల్స్‌ను పట్టుకున్నారు. పిఠాపురం ప్రాంతానికి చెందిన ఈ యువకులు అన్నవరం పరిసర ప్రాంతాల్లో చోరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.శుక్రవారం మండపం వెళ్లే రోడ్డులోని పోలవరం వంతెన సమీపంలో ఎస్ఐ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.2 లక్షల విలువైన నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడికి కాకినాడ ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్‌డిపిఓ హరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు పర్యవేక్షణలో పోలీస్ బృందం వ్యవహరించింది. ముగ్గురు బాల నేరస్తులను రాజమండ్రి ప్రొబేషన్ అధికారి ముందుకు హాజరు పరచారు.

# ఘనంగా అంతరిక్ష వారోత్సవం..






**జూలై 18 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం, తిరుపతి మరియు స్పేస్ కిడ్జ్ ఇండియా, చెన్నై సహకారంతో లోని అంతరిక్ష వారం 2025లో భాగంగా 2 రోజుల ఉపగ్రహ తయారీ వర్క్‌షాప్‌ను గర్వంగా నిర్వహించింది, మానవజాతి చంద్రునిపై అడుగుపెట్టిన చారిత్రాత్మక విజయాన్ని గుర్తుచేసుకుంది. ఈ ప్రత్యేక చొరవ తదుపరి తరం అంతరిక్ష ఔత్సాహికులను అన్వేషణ స్ఫూర్తిని ఆచరణాత్మక శాస్త్రీయ అభ్యాసంతో కలపడం ద్వారా ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి రోజు: ఖగోళ శాస్త్రం, ఉపగ్రహ భావనలు నీటి రాకెట్ ప్రయోగం: కీలకమైన ఖగోళ భావనలు మరియు ఉపగ్రహ సాంకేతికత యొక్క ఉత్తేజకరమైన ప్రపంచానికి విద్యార్థులను పరిచయం చేసే లీనమయ్యే సెషన్‌లతో వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఉపగ్రహాలు ఎలా పనిచేస్తాయో, వాటి నిర్మాణ రూపకల్పన మరియు వాటికి శక్తినిచ్చే ముఖ్యమైన ఎలక్ట్రానిక్‌లను పాల్గొనేవారు అన్వేషించారు. విద్యార్థి బృందాల ఉత్కంఠభరితమైన నీటి రాకెట్ ప్రదర్శన రోజుకు ఉత్సాహాన్ని జోడించింది, ప్రొపల్షన్ మరియు ఏరోడైనమిక్స్ సూత్రాలను దృశ్యమానంగా వివరిస్తుంది. రెండవ రోజు: డేటా సేకరణ కోసం స్మార్ట్ ఉపగ్రహాలను అసెంబుల్ చేయడం కోడింగ్ చేయడం: రెండవ రోజు, విద్యార్థులు తేమ మరియు ఉష్ణోగ్రత వంటి వాతావరణ పారామితులను కొలవడానికి సెన్సార్లతో కూడిన ఫంక్షనల్ మోడల్ ఉపగ్రహాలను అసెంబుల్ చేయడంలో నిమగ్నమయ్యారు. వారు ప్రాథమిక కోడింగ్ వ్యాయామాలలో కూడా పాల్గొన్నారు, నిజ-సమయ డేటాను సేకరించి ప్రాసెస్ చేయడానికి వారి పరికరాలను ప్రోగ్రామింగ్ చేశారు సైద్ధాంతిక అవగాహనను ఆచరణాత్మక ఆవిష్కరణగా మార్చారు. చంద్రునిపై దిగడాన్ని గౌరవించడం మరియు శాస్త్రీయ ఉత్సుకతను పెంపొందించడం: విస్తృత అంతరిక్ష వారోత్సవాలలో భాగంగా, ఈ వర్క్‌షాప్ చంద్ర అన్వేషణ యొక్క స్మారక మైలురాయికి నివాళి అర్పించింది. విద్యార్థులను వారి స్వంత ఉపగ్రహాలను రూపొందించడానికి, నిర్మించడానికి మరియు పరీక్షించడానికి ప్రోత్సహించడం ద్వారా, ఈ కార్యక్రమం మానవాళిని మొదట చంద్రునిపైకి తీసుకెళ్లిన మార్గదర్శక స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది మరియు అంతరిక్ష అన్వేషణను కొనసాగిస్తుంది. భవిష్యత్ అన్వేషకులను సాధికారపరచడం: బహుళ పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో, వర్క్‌షాప్ శాస్త్రీయ దృక్పథం మరియు ఆవిష్కరణలకు లాంచ్‌ప్యాడ్‌గా పనిచేసింది. యువతలో ఉత్సుకతను రేకెత్తించే మరియు అభ్యాసాన్ని ప్రోత్సహించే ఆకర్షణీయమైన విద్యా అనుభవాలను అందించడానికి తిరుపతిలోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం యొక్క లక్ష్యాన్ని ఇది బలోపేతం చేసింది.

## ఎన్.ఎస్.యు యోగవిభాగ విద్యార్థిని సైరేంద్రి ధేహిరికి ఒరిస్సా యోగాసన చాంఫియన్ షిప్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ పురస్కారం మరియు రాష్ట్రస్థాయిలో నాల్గవ పురస్కారం

**జూలై 18 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని యోగా విజ్ఞాన విభాగం నుండి ఎంఎస్సీ యోగా థెరపీ విద్యార్థిని సైరేంద్రి ధేహరి ఒడిశాలో జరిగిన జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది మరియు రాష్ట్రస్థాయి యోగాసన పోటీలో 4వ బహుమతిని పొందడం ద్వారా ఆమె యోగాసన విషయంలో తన నైపుణ్యాన్ని మరింత ప్రదర్శించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ గౌరవనీయ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్.కృష్ణ మూర్తి గారు సైరేంద్రి ధేహరి అత్యుత్తమ ప్రదర్శనకు అభినందనలు తెలియజేసి సత్కరించారు. యోగవిజ్ఞానవిభాగ ఆధ్వర్యంలో మరిన్ని బహుమతులు విశ్వవిద్యాలయానికి తీసుకురావాలని, యోగశాస్త్రంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయ అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా మాట్లాడుతూ ప్రథమ పురస్కారం సాధించడం సంస్థకు ఎంతో గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగవిజ్ఞాన విభాగాధిపతి డా.తపన్ కుమార్ ఘడయ్ మరియు యోగా విజ్ఞాన విభాగం అధ్యాపకులు, విభిన్న విభాగాల అధ్యాపకులు విద్యార్థినికి హృదయపూర్వక అభినందనలు మరియు ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.



## జాతీయ తైవాన్ విశ్వవిద్యాలయ విద్యార్థులు మహిళా విశ్వవిద్యాలయం సందర్శన

**జూలై 18, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్,మహిళా యూనివర్శిటీ మధ్య జరిగినటువంటి పరస్పర అవగాహన ఒప్పందంలో భాగంగా ,ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్ కి 3 నేలలు ఇంటర్న్‌షిప్ కోసం ముగ్గురు విద్యార్థులు (మిస్టర్.చుంగ్ చియా హ్సువాన్, సోషియాలజీ విభాగం (మిస్టర్.హువాంగ్ చెన్ క్రై, నాటక మరియు నాటక శాఖ ,మిస్.యుయి అకియామా, విదేశీ భాషలు మరియు సాహిత్య విభాగం) నేషనల్ తైవాన్ విశ్వవిద్యాలయం (ఎన్టీయూ),తైవాన్ నుండి రావటం జరిగింది. దానిలో భాగంగా వారు తిరుపతిలో ని మహిళా యూనివర్సిటీలో నాలుగు రోజులు పాటు వివిధ విభాగాలు మరియూ ఇంక్యుబేషన్ సెంటర్స్ ని సందర్శించటం జరుగుతూ ఉంది. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.వి.ఉమ గారిని వీరూ మర్యాదపూర్వకంగా కలిసారు.వారికి సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది .మద్యాహ్నం వారు వివిధ విభాగాల విద్యార్థినులతో ముఖాముఖి కార్యక్రమంలో పాలుగొన్నారు. దీనిలో భాగంగా వారు సంస్కృతీ, సంప్రదాయాలు ,విద్యావేత్తలు,వివిధ క్లబ్‌లు మరియూ వివిధ విద్యార్థుల మద్దతు వ్యవస్థల గురించి మహిళా వర్సిటీ విద్యార్దులు వారికి




వివరించారు మరియు వారి నుండి తెలుసుకున్నారు. ఈ విదేశీ విద్యార్ధులు ఇవాలా ఉదయం రాస్ నీ సందర్భించదం జరిగింది మరియు రేపు శ్రీకాళహస్తిలో నీ కలంకారి కళ గురించి దాని ద్వారా ఉపాధులు గురించి తెలుసుకోబోతున్నారు. భారతదేశం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో చాలా వేగంగా పురోగతి చెందుతుండటం వల్లన ఇక్కడ ఉన్నటువంటి ఉత్తమ అభ్యాసాలు ని తెలుసుకొని వారి దేశం లో అమ్మలు పరిచేందుకు ప్రణాలికలు తయారు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్. ఎన్.రజని ,డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్.పి.విజయ లక్ష్మి మరియు అసోసియేట్ డీన్ ప్రొఫెసర్.ఆర్.ఉషా తదితరులు పాల్గొన్నారు.

## వింజరం గ్రామంలో చిరుధాన్యాలు సాగు పై అవగాహన కార్యక్రమం

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 18** పోలవరం మండలం వింజరం గ్రామపంచాయతీ నందు చిరుధాన్యాలు సాగు మరియు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం ఏలూరు జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే. ఫణి కుమార్, మరియు ఎక్స్టెన్షన్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. నాగేంద్రబాబు, పాల్గొని సిరి ధాన్యాలు సాగు యొక్క ప్రాముఖ్యత సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. సిరి ధాన్యాలు సాగు మక్కువ చూపించే రైతులకు విత్తనాలు, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ ఇన్పుట్లు అనగా పురుగు మందులు ఎరువులను పూర్తి ఉచితంగా రైతులకు అందించడం జరుగుతుందని తద్వారా రైతులకు పెట్టుబడి బాగా తగ్గి నికర ఆదాయం పెంపొందించుకోవచ్చు. మార్కెట్లో మద్దతు ధర కూడా కింటాకు దాదాపు 3300 రూపాయలు వరకు ఉన్నది. కావున సాగు చేసే రైతులందరూ కూడా వారి యొక్క వివరాలను తెలియజేసినచో కావలసిన విత్తనాలు మరియు




ఇన్పుట్స్ ఏర్పాటు చేసేదామని రైతులకు తెలియజేశారు. తదుపరి మినుములు పంటపై వివిఎన్బి-8బీ పి యు-31, టిబిటి-104 రకాలు యొక్క లక్షణాలు వాటి యొక్క దిగుబడులు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగినది, మొక్కజొన్న పంటపై ముఖ్యంగా కత్తెర పురుగు పై యాజమాన్యంపై వాడవలసిన పురుగు మందులు, బయోలాజికల్ కంట్రోల్ పద్ధతులను రైతులకు సవివరంగా వివరించడం జరిగినది. జాతీయ ఆహార భద్రత మరియు పోషక మిషన్ పథకంలో భాగంగా 50% రాయితీపై వచ్చిన మినుములు విత్తనాలను సర్పంచ్ చేతుల మీదగా రైతులకు అందజేశారు.జరిగినది.ఈ కార్యక్రమంలో వింజరం గ్రామపంచాయతీ సర్పంచ్, మండల వ్యవసాయ అధికారి పోలవరం, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## చిన్న తరహా పరిశ్రమలు లాభదాయకం ఏపీఎం

ఎన్. మంగాయమ్మ

**తాళ్లపూడి, జూలై18, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ళపూడి మండల మహిళా సమాఖ్య కార్యలయం నందు చిన్న తరహా పరిశ్రమలు చేస్తున్న వారు గాని క్రొత్తగా వ్యాపారం చెయ్యాలనుకున్న మహిళలకు పురుషులకు వారి వ్యాపార అభివృద్ధికి సలహాలు ఇవ్వడంజరిగిందనిఅంతేకాకుండా పలు రకాల యూనిట్లను వాటి లాభదాయకమైన ఆదాయం గురించివివరించడం జరిగిందని (ఏపిఎం) ఎన్. మంగాయమ్మ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా లఘు పరిశ్రమల అభివృద్ధి ఎస్ ఐ డి బి ఐ. ఎం ఈ పి డి ఏ. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డి.ఆర్ డి ఎ - సెర్ప్ డిపియం జనార్దన్, ఎస్బిఐ ప్రక్కిలంక మేనేజర్ రాజు, యు బి ఐ తాళ్ళపూడి బ్యాంక్ మేనేజర్ నాగరాజు, బి ఓ ఐ అన్న నాగరాజు, మండల సమాఖ్య స్టాఫ్ సీసీ వివోఏ లు, మండల సమాఖ్య ప్రతినిధులు, అన్ని గ్రామాల నుండి మహిళా లబ్దిదారులు హాజరయ్యారని తెలిపారు



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

సైలాడ సతీష్, అక్కాంద్రా సన్యాసిరావు..



**పాతపట్నం జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ఈరోజు పాతపట్నం మేజర్ పంచాయితీ బూత్ నెంబర్ 38 నీలకంఠపురంవీధిలో "సుపరిపాలనలో తొలి అడుగు"లో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి, టౌన్ పార్టీ అధ్యక్షులు సైలాడు సతీష్, క్లస్టర్ ఇంచార్జ్ అక్కంద్ర సన్యాసిరావు,తడక లోకేష్ బమ్మిడి రమణయ్య,బమ్మిడి సరోజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ గా చిన్నింటి గౌరమ్మ..



**పాతపట్నం జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా మెలియాపుట్టి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన చిన్నింటి గౌరమ్మను కూటమి ప్రభుత్వం నియమిచింది. చిన్నింటి గౌరమ్మ అల్లుడు బైరిసింగి దినకర్. దినకర్ టీడీపీ మాజీ వైస్ ఎంపీపీగా పనిచేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఆయన అత్తగారైనా గౌరమ్మకు ఏఎంసి చైర్మన్ గా ఇచ్చారు..

## ముత్తుపల్లిలో 102 ఎకరాల భూమికి విముక్తి

రైతులు 87 మందికి యాజమాన్య హక్కులు బాపట్ల కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల జూలై 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామానికి చెందిన 87 మంది రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ 102 ఎకరాల భూమికి విముక్తి కల్పించినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ముత్తుపల్లి రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.గతంలో రెవెన్యూ అధికారులు ఆ భూమిని పోరంబోకు భూమిగా తప్పుగా నమోదు చేయడం వల్ల రైతులు దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రైతుల విజ్ఞప్తి మేరకు విచారణ జరిపి, భూములపై వారి యాజమాన్య హక్కులు గుర్తించడం జరిగిందని సూచించారు . త్వరలోనే పట్టాదారు పాస్‌బుక్లు జారీ చేస్తాం అని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



**తాళ్లపూడి,జూలై 18,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో పలు గ్రామాలలో అభివృది కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసినరాజమండ్రిపార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటిపురం దరేశ్వరి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ పద్మశ్రీతోఅభివృద్ధి పనులకు శంకుస్థాపనచేయడం జరిగింది పెద్దేవం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్ కమ్ డ్రైన్ శంకుస్థాపన అంచనా విలువ రూ.30లక్షలు.మరియు రైతులకు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారిచే సబ్సిడీ పై మంజూరైన డ్రోన్ మరియు పవర్ టిల్లర్ లు పంపిణి, వేగేశ్వరపురం గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ జల జీవన్ మిషన్ నిధులతో మంజూరైన 40 లక్షల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంక్ అంచనా విలువ రూ.34.60లక్షలనిర్మాణంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్లు పని శంకుస్థాపన అంచనా విలువ రూ.28లక్షలు మరియు రూ.25లక్షల సిసిరోడ్లు ప్రారంభోత్సవం తాళ్లపూడిగ్రామంలోఆర్డబ్ల్యూఎస్ శాఖ జల జీవన్ మిషన్ నిధులతో మంజూరైన 40 లక్షల నీరు కెపాసిటీ గల ట్యాంక్ అంచనా విలువ రూ.31.60 లక్షలు నిర్మాణం పనికి శంకుస్థాపన అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్లు పని అంచనా విలువ రూ.55 లక్షలు శంకుస్థాపన అన్నదేవరపేట గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ జిల్లా జీవన్ మిషన్ నిధులతో మంజూరైన లక్ష ఇరవై వేల లీటర్ల కెపాసిటీ గల ట్యాంక్ అంచనా విలువ రూ.65.40 లక్షలునిర్మాణంపనికిశంఖుస్థాపన, మరియుఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్లు పని అంచనా విలువ రూ. 30 లక్షలు ప్రారంభోత్సవం మరియు సూరయ్యపేట గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ జల జీవన్ మిషన్ నిధులతో మంజూరైన 20 లక్షల కెపాసిటీ గల ట్యాంక్ నిర్మాణం అంచనా విలువ రూ. 24.30 లక్షలు పనికిశంకుస్థాపనకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# బూరగాం గ్రామంలో సుపరిపాలనలో - తొలి అడుగు
## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..





**పాతపట్నం జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్** సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే తొలగించేలా ముందుకు వెళుతున్నామని ఇది మంచి ప్రభుత్వం అనిపించేలా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఎంజీఆర్ హామీ ఇచ్చారు... పాతపట్నం మండలం బురాగం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు,ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తూ గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఒక సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారు జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగింది జగన్ నియంత్రత్వంతో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయ్యింది అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్తో మహిళలు వంటింటి కష్టాలు తొలగిపోయాయి. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుతో వృద్ధులు వితంతులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారు. అలాగే ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి గ్రామాల్లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్ లతో పాటు పాతపట్నం మండల టిడిపి అధ్యక్షుడు పైల బాబ్జి ,పాతపట్నం టౌన్ అధ్యక్షుడు సైలాడ సతీష్, మెలియాపుట్టి మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమ్మలగూడ, బుర్జుగూడ గ్రామం లో ప్రకృతి
## వ్యవసాయ పద్ధతులతో వరి విత్తనాల శుద్ధి, లైన్ సోయింగ్







**పాతపట్నం జూలై 18, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలం, శోభా పంచాయతీ, కొమ్మలగూడ గ్రామం, శ్రీకాకుళం జిల్లా: కరీఫ్ సీజన్ పంటల సన్నాహాల్లో భాగంగా, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులు పాటించాల్సిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ సూచించిన ప్యాకేజీ ఆఫ్ ప్రాక్టీసెస్ ప్రక్రియలను పరిచయం చేస్తూ కొమ్మలగూడ , బుర్జుగూడ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులు బీజామృతంతో విత్తన శుద్ధి, లీఫ్ క్లిప్పింగ్ చేసి, లైన్ సోయింగ్ పద్ధతిలో వరి విత్తడం వంటి విధానాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎపిసిఎన్ఎఫ్, ఐసిఆర్పి ఎస్. వెంకట్ రావు, ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ ఒడిశి నేతాజీ, ఎంటైటిల్మెంట్ కోఆర్డినేటర్ జి.జగన్ బ్రెడ్స సంస్థ తరపున హాజరై రైతులను వరి లో ప్రకృతి వ్యవసాయ పద్ధతి లు ని తెలియచేస్తూ ప్రోత్సహించారు. రైతులు ఈ కొత్త పద్ధతులను పాటించడం వల్ల పంట దిగుబడులు మెరుగుపడడమే కాకుండా భూమి సారాన్ని కాపాడే అవకాశముందని వారు వివరించారు. ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ప్రముఖంగా వివరించారు. రసాయనాలపై ఆధారపడకుండా, భూమి జీవాన్ని కాపాడే విధానాల ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో, అధిక లాభాలు పొందే దిశగా ఎపిసిఎన్ఎఫ్ అందిస్తున్న మార్గదర్శకాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. రైతులు పొలంలోనే ప్రదర్శనలు చూసి, ప్రశ్నలు అడిగి, సందేహాలు నివృత్తి చేసుకున్నారు.బ్రెడ్స్ సంస్థ ప్రస్తుతం శోభా పంచాయతీ పరిధిలోని 12 గ్రామాలు, అలాగే పెద్దసునాపురం పంచాయతీ పరిధిలోని 7 గ్రామాలలో రెండు ముఖ్య అంశాలపై పని చేస్తోంది. అవి 1. ప్రకృతి వ్యవసాయం,2. ఎంటైటిల్మెంట్స్ . ఈ రెండు థీమ్స్‌ను అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ మద్దతుతో అమలు చేస్తోంది. ఈ ప్రాంతంలో మా బృందం రైతులకు సకాలంలో శిక్షణలు, పొల స్థాయి సందర్శనలు, విత్తన శుద్ధి విధానాలు, ఖర్చు తగ్గించే పద్ధతులు, ప్రభుత్వం అందించే లబ్ధులు గురించి అవగాహన కల్పిస్తూ కృషి చేస్తోంది. రైతులు తక్కువ ఖర్చుతో, ప్రకృతిని కాపాడుతూ మంచి దిగుబడులు సాధించేందుకు బ్రెడ్స్ సంస్థ తరపున మేము ఎప్పటికప్పుడు పర్యటనలు నిర్వహిస్తూ, మార్గదర్శకాలు అందిస్తున్నాము. ఈ కార్యక్రమం ద్వారా బుర్జుగూడ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కొత్త సాంకేతికతలు అవగాహన చేసుకుని, ఈ కరీఫ్ సీజన్‌లో అమలు చేయడానికి ముందుకు వచ్చారు. రైతుల కృషి మరియు సంస్థల సహకారంతో పచ్చని పొలాలు, లాభదాయకమైన పంటలు ఈ ప్రాంతంలో కనిపించడం ఖాయం అని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులకు సబ్సిడీపై డ్రోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్..





**పాతపట్నం జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్..** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్లను రైతు గ్రూపులకు 80% సబ్సిడీతో అందిస్తుంది.. పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం గ్రామ పంచాయతీకి చెందిన రైతు గ్రూపులకు కూటమి ప్రభుత్వం 80% సబ్సిడీతో మంజూరు చేసిన డ్రోన్ లను పంపిణీ చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో సహాయపడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్ లను సబ్సిడీపై అందిస్తుంది. 80% సబ్సిడీతో రైతు గ్రూపులకు కూటమి ప్రభుత్వం అందిస్తుందని దీని ద్వారా పురుగు మందులు పిచికారి చేయడం కూలీల కొరతను అధిగమించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పని చేయొచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులను కోరడం జరిగింది. ఒక్కో డ్రోన్ ధర రూ. 9.80 లక్షలు కాగా... బ్యాంకు రుణం ద్వారా ఆ ప్రభుత్వం సబ్సిడీగా రూ. 7.84 లక్షలకు తిరిగి ఇస్తుంది. అప్పుడు రైతుకు ఈ డ్రోన్ దాదాపు రెండు లక్షలకే లభిస్తుందని. ఈ డ్రోన్ కోసం రైతులు కనీసం ఐదుగురు కలిసి ఒక గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలి. అంతే కాదు ఐదుగురిలో ఒక వ్యక్తి కనీసం 10వ తరగతి వరకు చదివి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధి పొందిన రైతులు, అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగంపర్తిలో సిపిఐఎంఎల్ వినోద్ మిశ్రా జిల్లా విస్తృత స్థాయి సమావేశం.





**కాకినాడ జిల్లా ఏలేశ్వరం** ఏలేశ్వరం, సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం ఏలేశ్వరం మండలం లింగంపర్తి పార్టీ కార్యాలయం వద్ద గండేటి పెద నాగమణి అధ్యక్షతన చేపట్టారు.ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రధానంగా ఏలేశ్వరం మండలం జె.అన్నవరం,తిరుమాలి గ్రామాలలో దళితులకు భూదాన బోర్డు వారు పట్టాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ మండల అధికారులు భూమి అప్పగించడంలో నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని కొసిరెడ్డి గణేష్ అన్నారు.ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 2017 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు 260 మందికి వైఆర్సి భాధిత పిల్లలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చినప్పటికీ,జిల్లా కలెక్టర్,ఆర్డిఓ,మండల తాసిల్దార్ కాలయాపన చేస్తూ ఇప్పటికి ఇండస్థలాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించలేదని మండిపడ్డారు.ఏ పాలక పార్టీ అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు బూటకపు కబుర్లు తప్ప మరేమీ లేదని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేయడం తప్ప ఏమి లేదన్నారు. రైతన్నలకి ప్రభుత్వ భరోసా మాయమైపోయిందని, మహిళలకు 1500 రూపాయలు ఏమైందని,ఉచిత బస్సు ప్రయాణం గాలిలో కలిసిపోయింది అని సందర్భంగా కొసిరెడ్డి గణేశ్వరరావు అన్నారు.మన హక్కులను పోరాటం ద్వారానే సాధించుకోగలుగుతామని, పాలక ప్రభుత్వాలు మనకు ఏదో సంస్కరణ పథకాల ద్వారా ఉపాధి కల్పిస్తారు అనేటువంటిది వట్టి బూటకమని అయన అన్నారు. రమణయ్యపేట నుండి జె అన్నవరం వరకు పది సంవత్సరాల నుండి చెడిపోయిన రోడ్డు గుంతలతో ప్రమాదాలకు గురవుతున్న ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదని,ఆ రోడ్డు కాంట్రాక్టు,ఆ రోడ్డు సొమ్ము దోసుకుపోయాడా కారణం అధికారులు కానీ ప్రజాప్రతినిధుల ఎందుకని ఈ విషయాన్ని పట్టించుకోవటం లేదు అర్థం కావటం లేదన్నారు.మండల రెవెన్యూ అధికారులు సమస్యలు పట్టించుకోకపోవడం కోర్టు ధిక్కారణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని,అధికారులు చేస్తున్న నిర్లక్ష్యాన్ని తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రజా ఉద్యమాల ద్వారానే మా సమస్యను పరిష్కరించుకుంటామని తెలిపారు

## జులై 21 పత్తికొండలో బివీఎస్ నిరసనగలం జయప్రదం చేయండి.



**ప్రజా జ్యోతి మద్దికేర** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం మద్దికేర మండలం మదనంతపురం గ్రామంలో బోయ వాల్మీకి సమితి పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవ నాయుడు, మదనంతపురం గ్రామంలో బోయ వాల్మీకులతో మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కర్నూల్ ఎస్టిబిసి కాలేజ్ గ్రౌండ్ లో బోయ వాల్మీకుల బహిరంగ సభలో నరేంద్ర మోడీ గారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో వాల్మీకులకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని బోయ వాల్మీకుల పెద్ద ఎత్తున పత్తికొండలో బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అందుకుగాను ప్రతి ఒక్క వాల్మీకి సోదరుడు ఈనెల జూలై 21 సోమవారం జరిగే కార్యక్రమానికి వేలాది సంఖ్యలో కదిలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బోయ వాల్మీకుల శక్తి వినిపించాలని పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవ నాయుడు అన్నారు, ఈ కార్యక్రమంలో తలారి చంద్ర, లక్ష్మణస్వామి, రామకృష్ణ, లారేంద్ర, హనుమన్న శేఖర్, చిరంజీవి, రంగనాయకులు, వినోద్, సురేష్, నెట్టికంటి, లింగన్న, అర్జున్ సత్తన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ చుట్టూ,,,, ప్రజాపాలన పక్కన పెట్టి పోలీస్ పాలన నడుస్తుంది




శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర. సిపిఎం నాయకుడు చల్లా జగన్ ఆవేదన జిందాల్ బాధితులకు న్యాయం చేయమంటే, భాదితులకు ఉండే హక్కులు, చట్టాలు అమలు చేయమంటే జిల్లాలో అధికార యంత్రాంగం, పాలకులు , ప్రజా ప్రతినిధులు పట్టింకోకుండా పోలీస్ చట్టం పేరు పోలీస్ పాలన సాగడం విచారకరం అని సిపిఎం నాయకుడు చల్లా జగన్ అన్నారు శుక్రవారం బొడ్డవరల లో నిర్వాసితుల వద్ద జగన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో హక్కులు కాలరాసి పాకిస్తాన్ తరహా పాలన జిందాల్ చుట్టూ అమలు చేయడం హేయమైన చర్య అన్నారు ప్రజల తరుపున నిలబడితే పోలీసులు బైడవర్ కేసులా? నిర్వాశితులను కట్టడి చేసి చేసేందుకు నిర్వాసితులు కనీసం హైవే రోడ్డు అంచు తాకినా పోలీస్ వలయం చుట్టుముడుతుందని ...... కానీ కట్టాలని పోటీ నిరసన పేరుతో జిందాల్ ఆఫీస్ చుట్టూ చేరితే వారికి పోలీసులు రాజమర్యాదలు చేస్తున్నారు అని అన్నారు పోలీస్ చట్టం జిల్లాలో అందరికి ఒకలా పనిచేయదా అని జగన్ అన్నారు జిందాల్ నిర్వాసితుల ఉద్యమం కోసమే సెక్షన్ 30 పెట్టడం నిర్వాసితులకు అన్యాయం చేయడమే అన్నారు ప్రశాంతంగా నిరసన చేస్తున్న వారికి అనుమతులు ఇవ్వకపోగా కేసులతో భయం పెట్టడం ప్రజాస్వామ్య విఘాతం అన్నారు

## మాజీమంత్రి ఆర్కే రోజాపై అసభ్యకర వాక్యాలు చేసిన నగరి టిడిపి ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి

**వైయస్సార్సీపి ఐటి విభాగపు అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** మాజీ మంత్రి ఆర్కే రోజాపై అసభ్యకరమైన వాక్యాలు చేసిన నగరి టిడిపి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవుడు, వైఎస్ఆర్సిపి పత్తికొండ నియోజకవర్గం ఐటి విభాగపు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి రోజా ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. టిడిపి నాయకులు వ్యక్తిగత విషయాలలో, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటని అన్నారు.

## పొగాకు కొనుగోలు కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు

**బ్లాక్ బర్లీ 2529 మె. టన్నుల కొనుగోలుకు ఆమోదం**



**బాపట్ల జూలై 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు చేసిన 2529.650 మెట్రిక్ టన్నుల బ్లాక్ బర్లి పొగాకును జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో ఆమోదించినట్లు కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.కొనుగోలు చేసిన పొగాకును కొంతవరకు గోడౌన్లలో నిల్వ చేయగా, మిగిలిన మొత్తాన్ని పెద్ద గోడౌన్లకు తరలించేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టాలని జిల్లా మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కొనసాగుతున్న కొనుగోలును కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నారు.రైతులకు గ్రేడింగ్‌పై అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ అధికారికి సూచనలు, ప్రాథమిక పరపతి సంఘాల ఆడిట్‌కు డిసిఒను నియమించారు. కొత్త గోడౌన్ల కోసం పరిశీలన చేయాలని రెవెన్యూకి, మార్కెటింగ్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మౌలిక సదుపాయాల మెరుగుదలకూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మార్క్ ఫైడ్ డీఎం కరుణశ్రీ, వ్యవసాయ అధికారి రామకృష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులైన గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం మరియు అభివృద్ధి దిశగా పనిచేస్తున్నాం

ఎంపీ. పురందరేశ్వరి



**తాళ్లపూడి,జూలై18, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరిజిల్లాకొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంలో పర్యటించిన ఎంపీ పురందేశ్వరి. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళగాపనిచేస్తున్నామనిఆమె అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలనే దృఢ సంకల్పంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.గతఐదుసంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అభివృద్ధి అనే పదానికి తావు లేకుండా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిపథంలోనడుస్తుందని అన్నారు. కేంద్రం పూర్తి సహకారంతో అమరావతికి 15 వేల కోట్లు వరల్డ్ బ్యాంక్ ద్వారా అదేవిధంగా హడ్కో11 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు 12,500 కోట్లు స్టీల్ ప్లాంట్ కు 11 వేల 400 కోట్లు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా రూరల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ కింద ఏవైతే నిధులు రాష్ట్రానికి వస్తాయో అవి ఎప్పటికప్పుడు అందిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి ఇంటికి నీటి కుళాయి కలెక్షన్లు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కూటమి నాయకులు పూర్తి సహకారం అందించడం కారణంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. రాబోయే కాలంలో కూడా ఎన్డీఏ కుటుంబాన్ని ప్రజలు ఆశీర్వదిస్తారనికోరుకుంటున్నానుఅనిఅన్నారు. ఈకార్యక్రమంల తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగు నీరు**
**గ్రామంలో ముమ్మరంగా సీసీ రోడ్లు ,**
**డ్రైనేజీ ల నిర్మాణాలకు చర్యలు**
**కూటమి తోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యం**
**అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తింపు**
**రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్,ఆమదాలవలస**
**ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామాలుగా అభివృద్ధి పరిచేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామంలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు జరిగేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు పొందూరు మండలం తాడివలస పంచాయతీలో జలజీవన్ మిషన్ నిధులతో 91 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఇంటింటికీ కొళాయిల ద్వారా మంచినీరు అందించేందుకు మంచినీటి వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.వీటితో పాటు గండ్రేడు గ్రామంలో రూ. 34. 75 లక్షల నిధులతో సీసీ రోడ్లు , డ్రైనేజీ ,లత్సయ్య పేట లో గ్రామంలో రూ . 45 లక్షల నిధులతో సీసీ రోడ్లు లకు ఆయన శంకుస్థాపన చేశారు.సర్పంచ్ తమ్మినేని మణెమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల విగ్రహాలను ఆయన ప్రారంభించారు.వీటితో పాటు 17 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న పలు జనరంజిక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.సంక్షేమ పథకాలు అందుతున్న విధానం పై ఆయన ఆరా తీశారు. అర్హతే ప్రామాణికంగా సాంకేతిక,వివక్ష పరమైన సమస్యలు తొలగించి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గ్రామాలలో ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేయడానికి, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించడానికి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ఎంత గానో తోడ్పడుతుందన్నారు.ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ ప్రగతి పథంలో పరుగులు తీసేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తూ ప్రతీ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా మార్చడమే తన అభిమతమన్నారు.రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమపాలలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు



చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, పి. ఏ .సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ , ,పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ కింజరాపు వెంకట రమణ , చింతాడ వాసు దేవ రావు ,తమ్మినేని శ్రీను, వెంకటరావు ,మాజీ సర్పంచ్ లక్ష్మణ,ఆర్. డబల్యూ.ఎస్ డి.ఈ ఏ .వి.పి సుబ్బలక్ష్మి , జె.ఈ ఎం.వి.కె నాయుడు ,పి.ఆర్ డిపార్ట్మెంట్ సిబ్బంది,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,ఎంపిడిఓ మన్మథ రావు,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , హౌసింగ్ ఏ.ఈ బాబూ రావు ,కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# యుటిఎఫ్ లో చేరిన శేషగిరిరావు

**ఒక ఉపాధ్యాయ సంఘంలో జిల్లా నేతగా పనిచేస్తున్న**
**పసుపుల శేషగిరిరావు యుటిఎఫ్ లో చేరారు.**

**బద్వేల్ జూలై 18 (ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్ లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ల ఆధ్వర్యంలో పసుపుల శేషగిరి యుటిఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజా, మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ శేషగిరిరావు విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, ఉపాధ్యాయ సంక్షేమానికి పాటుపడ్డాడన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకునిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారన్నారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల మంచి అవగాహన, ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించే శేషగిరి రావు యుటిఎఫ్ లో చేరడం మంచి పరిణామన్నారు. ఆయన చేరికతో యుటిఎఫ్ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యుటిఎఫ్ చేరిన శేషగిరిరావు మాట్లాడుతూ యుటియఫ్ భావజాలానికి, తన భావజాలానికి దగ్గరి సంబంధం ఉన్నప్పటికీ కొన్ని కారణాలవల్ల ఇతర సంఘాలలో పనిచేయాల్సి వచ్చిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల యుటిఎఫ్ రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుండటం, రాష్ట్రంలోనే ఒక బలమైన సంఘంగా ఉంటూ ఉపాధ్యాయుల పక్షపాతిగా వ్యవహరిస్తూ విద్యారంగం పట్ల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తుండటంతో సంఘం సిద్ధాంతాలకు ఆకర్షితుడనై యుటిఎఫ్ లో చేరానన్నారు. యుటిఎఫ్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాతరాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరి, పెండ్లిమర్రి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.సుబ్బారావు, కె.సూర్య కుమార్, కడప నగర ప్రధాన కార్యదర్శి హిఫాజుతుల్లా, నాయకులు శివ




శంకర్ లు పాల్గొన్నారు.

# అన్నదాత ప్రయోజనమే లక్ష్యం

**సబ్సిడీ పై రైతులకు యూరియా పంపిణీ**
**వ్యవసాయ సహాయ సంచాలకులు వడ్డాది శ్రీనివాస రావు**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతుల ప్రయోజనమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని రణస్థలం వ్యవసాయ సహాయ సంచాలకులు వడ్డాది శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం పొందూరు మండలం బాణం రైతు సేవా కేంద్రంలో రైతులకు పారదర్శకంగా సబ్సిడీపై అందిస్తున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 252 రైతులకు 444 బస్తాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా సబ్సిడీ పై రైతులకు ఎరువులను అందించడం ద్వారా ఖర్చు తగ్గి ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్కువ ధరకే ఎరువులు లభించడం వల్లన రైతులు తమ పంట పొలాల్లో అవసరమైన మేరకు ఎరువులు వినియోగించి అధిక దిగుబడి పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్,బాణం మాజీ సర్పంచ్ కింజరాపు వెంకటరమణ,మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీనివాస బాబు , అగ్రికల్చర్ అసిస్టెంట్ మరుడా



వెంకటేష్ , , కొన్న చిన్న సూరి, కొల్లి సూర్యనారాయణ , పెద్దింటి నీలం నాయుడు ,తదితర రైతులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో భయం..భయం



**నందిగామ, జూలై 18 (ప్రజాజ్యోతి)** నందిగామ పట్టణం రెండో వార్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అనుఅభి సినిమా హాల్ వీధిలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల బెడద కారణంగా ఇంటి నుంచి బయటకు రావడానికి వృద్ధులు, పిల్లలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కుక్కల భయంతో స్కూల్ విద్యార్థులు స్కూల్ కి వెళ్ళాలన్నా భయపడి మళ్లీ వెనక్కి వెళ్లే పరిస్థితి నెలకొందని మరియు టిఫిన్ కి వెళ్లాలన్న, చిల్లర కొట్టుకు వెళ్లాలని పిల్లలను పంపించాలంటే భయపడుతున్నామని ఇక్కడ నివాసం ఉంటున్న పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు.

## టిడిపి హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

**మార్కెట్ యార్డ్ చైర్మన్ గా**
**ఎస్ ఎం డి సేఫినాయక్**



**లక్కిరెడ్డిపల్లి జూలై 18( ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ హయాంలోని మైనార్టీలకు పెద్దపీట వేసిందని మండల టిడిపి ఇన్చార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు న్యాయం జరిగిందని వైసీపీ ప్రభుత్వంలో కేవలము ఒక వర్గానికి మాత్రమే పదవులు కట్టపెట్టేవారని ఆయన అన్నారు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు మైనార్టీలకు మార్కెట్ యార్డ్ పదవి ఇచ్చిన పాపాన పోరన్నారు తెలుగుదేశ ప్రభుత్వంలో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మైనార్టీలను గుర్తించి మార్కెట్ యార్డ్ ఎస్ఎండి, సేఫినాయక్ నియమించారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పదవులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు యార్డ్ చైర్మన్ ప్రమాణస్వీకారం రోజు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ముస్తాక్ అహ్మద్ అన్వర్ భాష మసూద్ తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష

**పథకాల అమలులో వేగం పెంచాలని అధికారులకు సూచనలు**



**బాపట్ల జూలై 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రెవెన్యూ శాఖ పనితీరును మెరుగుపర్చాలని, ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు.అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పీ4 పథకాలు, ఇళ్ల స్థలాల కేటాయింపులు, క్రమబద్ధీకరణ, హిట్ అండ్ రన్ పరిహారాలు, యుద్ధ వీరుల కుటుంబాలకు స్థలాలు, స్మశానవాటికల ఏర్పాటు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు చేశారు. ఆయా పథకాలలో ఆధార్ వెరిఫికేషన్, గ్రామ సభల ద్వారా మార్పులు, చేర్పులు ఈ నెల 21 లోపు పూర్తి చేయాలని సూచించారు.పీ4లో మార్గదర్శకుల ఎంపికకు ఆదాయ పరిమితులు విధిస్తూ, వారికోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటునకు సిపిఓకు సూచనలు చేశారు.ఇళ్ల స్థలాల అర్హతలు, భూక్రమబద్ధీకరణ, ఫిర్యాదులపై స్పందన, రోడ్డు ప్రమాదాల్లో పరిహారం వంటి అంశాలపై కార్యాచరణను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలియజేశారు .ఈ సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సిపిఓ షాలేమ్ రాజు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు

**బ్లాక్ మార్కెట్‌కు తావు లేకుండా కఠిన చర్యలు**
**ఆర్డీవో కె. బాలకృష్ణ**



**నందిగామ, జూలై 18, (ప్రజాజ్యోతి)** నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ నందిగామ పట్టణంలోని వివిధ ఎరువుల దుకాణాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దుకాణాల్లో ఉన్న ఎరువుల నిల్వలు, అమ్మకాలు, ధరల ప్రదర్శన పద్ధతులు మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు ప్రభుత్వ ధరలకు మించి అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా కొనడానికి వచ్చిన రైతులకు వేరే ఎరువులు తీసుకుంటే మాత్రమే యూరియా ఇస్తామంటే, అలాంటి దుకాణాలపై చర్యలు తప్పవని తెలిపారు. ప్రతి దుకాణంలో రోజువారీ ధరల బోర్డు బహిరంగంగా ప్రదర్శించాలని గుర్తు చేశారు. రైతులు నానో యూరియాను వాడేలా అధికారులు ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.రైతులకు మోసం లేకుండా, ప్రభుత్వ ధరలకే ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో స్పష్టం చేశారు. ఈ తనిఖీలో నందిగామ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మరియు నందిగామ తహసీల్దార్ పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాముడన్న కలిసిన లక్కిరెడ్డిపల్లె మార్కెట్ చైర్మన్



**చిన్నమండెం జూలై 18 (ప్రజా జ్యోతి)** శుక్రవారం రోజు సాయంత్రం మండలంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి స్వగ్రామం నందు నూతనంగా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ షఫీ నాయక్ మంత్రివర్యులను కలిసి చైర్మన్ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దుశ్యాలవాతో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి చంద్రశేఖర్ ఫకీరయ్య భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల రక్షణ మన బాధ్యత:

రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్



**గుంతకల్లు జూలై 18 (ప్రజాజ్యోతి):** లింగ నిర్ధారణ నిషేధం మరియు చట్టబద్ధమైన అబార్షన్ విధానాలపై నర్సింగ్ హెూం గైనకాలజిస్టులు మరియు రేడియాలజిస్టులకు అవగాహ న కార్యక్రమంను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిసి మరియు పిఎన్డిటి చట్టం మరియు అబార్షన్ చట్టానికి సంబంధిం చిన అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావే శం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడు తూ ప్రధానంగా లింగ నిర్ధారణ నిషేధం పిసి పిఎన్డిటి ఆక్ట్, 1994 ప్రకారం గర్భంలో భ్రుణానికి లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా నిషిద్ధం, లింగ నిర్ధారణ చేసినట్లు లేదా ప్రయత్నించినట్లు తెలిస్తే, సంబంధిత స్కాన్ సెంటర్, గైనకాలజిస్టు మరియు రేడియాలజిస్టుపై చట్ట పరమైన చర్యలు (జైలు శిక్ష, దండన, సర్టిఫికెట్ రద్దు) అమలవుతాయి. పి4 కార్యక్రమం మరియు మార్గదర్శి రిజిస్ట్రేషన్ ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ మాట్లాడు తూ ఫారం ఎఫ్ ఫైలింగ్ ప్రతి స్కానింగ్ కి ముందు ఆర్ సి హెచ్ ఐడితో పాటు పూర్తి వివరాలతో ఫారం ఎఫ్ తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. చట్టబద్ధమైన అబార్షన్ ఎంటిపీ ఆక్ట్, 1971 (అమెండెడ్ 2021) ప్రకారం అబార్షన్ కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో మాత్రమే, అర్హత కలిగిన వైద్యుని ఆధ్వర్యంలో చట్టబద్ధంగా చేయవచ్చు. లింగ వివక్ష కారణంగా అబార్షన్ చేయడం నేరంగా పరిగణించబడుతుంది. నిరంతర మానిటరింగ్ మరియు పర్యవేక్షణ జిల్లా అధికారులు నిబంధనల మేరకు స్కానింగ్ సెంటర్లపై తరచూ తనిఖీలు జరుగుతా యి. అన్ని నర్సింగ్ హెూమ్‌లు పిసి పిఎన్డిటి చట్టానికి అనుగుణంగా పూర్తి పత్రాలు, రిజిస్టర్‌లు నిర్వహించాలి. అలాగే పాల్గొన్న వైద్యులకు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్తులో జరిగే లోపాలను నివారించే సూచ నలు ఇవ్వబడ్డాయి. ఈ అంశాల్లో సహకరించని సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకునే విషయంలో అధికారులు స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ గైనకాలజిస్టు మరియు రేడియాలజిస్టు డయాగ్నస్టిక్ సెంటర్ ల రేడియాలజిస్టు, డాక్టర్ గంగాధర్, డాక్టర్ హరిత పిపి యూనిట్ గుంతకల్లు మరియు వేణుగోపాల్ డివై హెల్త్ ఎడ్యుకేట్ ఆఫీసర్, రియాజ్ ఏంఓ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఎల్ ఎన్ పేటలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి శాంతి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం




**ఎల్ ఎన్ పేట, జూలై 18 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలంలోని మొదుగువలస ఆర్ అండ్ ఆర్ కాలనీ, చిన్న కొల్లివలస నందు బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ వైఎస్సార్సీపీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సూపర్ సిక్స్ అంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తూ గద్దెనెక్కిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు వంఛనతో గడిపేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేని స్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఎన్నికల్లో వల్లమాలిన హామీలు ఇచ్చి.. గెలిచాక మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేయడం చంద్రబాబు నైజం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను. ఎన్ని సవాళ్లు ఎదురైనా మాట తప్పడం మడమ తిప్పకుండా తుచా తప్పక అమలు చేయడం వైయస్ జగన్ నైజమని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని తెలియజేశారు. ఈ కూటమి పాలనకు స్వస్థి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, ప్రజలు విస్తుపోయారని తెలియజేశారు.

# ఆర్ డి టి సేవలు పునర్దించాలి,విభజన హామీలు అమలు చేయాలని ఢిల్లీలో డివైఎఫ్ఐ ధర్నా




**గుంతకల్లు జూలై 18 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు,(ఆర్ డి టి) సేవా కార్యక్రమాలు పునరుద్ధర ణ చేయాలని కోరుతూ శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతరమంతర్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు రహీం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్ర బాబు,మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు అనేకం ఇచ్చారని కానీ నేటికి అవి అమలు దిశ కు చర్యలు చేపట్టడం లేదన్నారు. మరియు అనంత పురం జిల్లాకు ఎనలేని సేవలు అందిస్తున్న ఆర్డిటి సేవా కార్యక్ర మాల కోసం ఉపయోగిస్తున్న అకౌంట్ ను నిలుపు వేయడం దుర్మార్గం తిరిగి అకౌంట్ ను పునరుద్ధరించాలని,ముఖ్యంగా విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పారు కానీ ఇప్పుడు అది ముగిసిన అధ్యయమని అంటున్నారు. తిరుపతిలో జరిగిన సభలో తిరుమల వెంకన్న సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు సంవత్సరాల హెూదా ఇస్తామని ఇప్పటికే ఏం లేదన్నారు. హెూదా ఇవ్వకపోవ డానికి కేంద్రానికి ఉన్న అడ్డంకు లు ఏమిటని ప్రశ్నించారు. దొనకొండలో పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాల ని.పరిశ్రమలు వస్తె వలసలు కరువు తీరుతుందని అన్నారు. 32 మంది ప్రాణ బలిదానం తో ఏర్పరుచుకున్న విశాఖ ఉక్కు ను ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగుగులు వేస్తుందని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రం భాగస్వా మ్యంలో కీలక భూమిక పోషిస్తున్న తరుణం లో ఇదే సరైన సమయం అని కేంద్రం పై ఒత్తిడి తెచ్చి విభజన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. ఏపీ అంటే అమరావతి,పోలవరమే కాదని విభజన హామీలు కూడా ఉన్నాయని,వెనుక బడిన ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం ముఖ్యమే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగి యువతీ యువకు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు అశోక్,వంశీ , రామంజి,రమణ రంగా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె కు కాంగ్రెస్ సంఘీభావం



**నందిగామ, జూలై 18 (ప్రజాజ్యోతి)** నందిగామ పట్టణంలో గతకొద్ది రోజులుగా మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు నందిగామ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మంద వజ్రయ్య మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజుపల్లి అనిల్ కుమార్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి నరేంద్ర, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్ కుమార్, కండెల శ్రీను, మార్కపూడి దాసు, బ్రహ్మం, తమ్మవరపు బాల్, అనంద్, కే బేబీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అవగాహన పెంచుతున్న 'శక్తి' బృందాలు

ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై చీరాలలో ప్రత్యేక కార్యక్రమం




**బాపట్ల జూలై 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో శక్తి బృందాలు పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల మండలంలోని వాడరేవు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్ఐ చంద్రశేఖర్, శక్తి బృందం ఎస్ఐ హరిబాబు పాల్గొన్నారు. విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, అత్యవసర సమయంలో 112, 100 నంబర్ల ఉపయోగం గురించి వివరించారు. ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్,బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బాలికలు చట్టవిరుద్ధమైన బాల్య వివాహాలపై గట్టిగా స్పందించాలన్నారు. సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . సమస్యలు ఎదురైతే భయపడకుండా పోలీసుల సహాయం కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శక్తి బృంద సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

# కడప ఉక్కు కోసం డిల్లీలో డివైఎఫ్ఐ ధర్నా

**బద్వేల్ జూలై 18 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని కోరుతూ కడప ఉక్కు పట్ల కేంద్రం తీరును నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద నిరసన తెలపడం జరిగిందని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలో స్పష్టంగా చట్టబద్ధంగా రాసుకున్న కడప ఉక్కును కేంద్రం పూర్తిగా విస్మరించిందన్నారు. మోడి ప్రభుత్వం గడిచిన ఇన్ని దఫాలుగా అధికారంలోకి వచ్చినా కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదు అంటే మన పట్ల ఏ స్థాయిలో వివక్షత ఉందో అర్థం అవుతున్నదన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు,కరువు నివారణ జరగాలన్న భారీ ఉపాధి పరిశ్రమ అవసరం అని అది కడప ఉక్కు పరిశ్రమనే అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా కడప ఉక్కు పై నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. కేవలం ఎన్నిక మానిఫెస్టో లాగా కడప ఉక్కు ను చూస్తున్నారే కానీ ఏర్పాటు పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ముఖ్యమంత్రులు ప్రభుత్వాలు మారుతూ శంకుస్థాపనలు చేస్తున్నారే కానీ ఉక్కు పనులు ఒక్కరు మొదలెట్టలేదన్నారు. ఈ ప్రాంత యువత పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కడప ఉక్కు కు కేంద్రంతో కొట్లాడి నిధులు రాబట్టాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం




జాతీయ స్థాయి ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, నాయకులు సురేంద్ర,పిచ్చయ,శివ తదితరులు పాల్గొన్నారు.

# కవిటంలో తాగునీరు సరఫరా పునరుద్ధరణ

పైపులైన్ మరమతుల కారణంగానే తాగునీటి సమస్య

యుద్ధ తాగునీటి సమస్య పరిష్కారం



**ప్రజా జ్యోతి(జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, జులై -18:** పోడూరు మండలం కవిటం శివారు నల్లవెంకయ్య చెరువులో పైపులైను మరమ్మత్తుల కారణంగా గత రెండు రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది. దీంతో కాలనీవాసులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన చేపట్టగా స్థానిక సర్పంచి సిహెచ్. పూర్ణిమ, పంచాయతీ కార్యదర్శి కే.కృష్ణవేణి మరమ్మత్తు పనులను శరవేగంగా పూర్తి చేసి శనివారం ఉదయం నుంచి తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. శుక్రవారం కాలనీవాసులు తాగునీటి ఇబ్బంది లేకుండా ట్యాంకుల సహాయంతో నీటిని అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ నల్ల వెంకయ్య చెరువు కాలనీలో మరమ్మతులు హుటా హుటిన పూర్తి చేసామని శనివారం నుండి యధాతథంగా మీరును అందించే ఏర్పాట్లు చేసామన్నారు. కాలనీవాసులు తాగునీటికి ఇబ్బంది ఉండదని, అధైర్య పడవద్దని ఆమె సూచించారు. శుక్రవారం సాయంత్రం తాగునీరు అందించేందుకు టిడిపి నాయకులు సహకరించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

# ఆగస్టు 10 -12 సీపీఐ 2వ మహాసభలను విజయవంతం చేద్దాం

జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు,నికర జలాల సాధనకోసం ఉద్యమిద్దాం

జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలి

మహాసభల కరపత్రాలు విడుదల చేసిన సీపీఐ నాయకులు




**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 18** ఆగస్టు 10 -12 న మదనపల్లి లో జరగనున్న సీపీఐ 2వ మహాసభలను విజయవంతం చేద్దామని, అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు, నికర జలాలు సాధనకోసం ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు శుక్రవారం సీపీఐ జిల్లా మహాసభల కరపత్రాలు సీపీఐ-ఏఐటీయూసీ నాయకులు విడుదల చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో నల్లధనం వెలికితీత,పన్నుల భారాలు తగ్గింపు,ధరల నియంత్రణ, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన వంటి హామీలు అమలులో వైఫల్యం చెందిందని ఆరోపించారు. కార్పొరేట్ సేవలో మునిగి తేలుతూ ప్రజా కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్మికుల పనిగంటలు, కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రంతో మాట్లాడి నిధులు రాబట్టకుండా బీజేపీతో అంటకాగుతున్నారని విమర్శించారు జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు సత్వరం పూర్తి సాగు నీరు త్రాగునీరు అందించాలని కోరారు. తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పుణంనిర్మించాలని, కడప - బెంగళూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరిపించి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనికోరారు .అటో,హమాలీలకు భవణ నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మామిడి , టమోటా, బొప్పాయి ఆధారిత పరిశ్రమలు, టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ 10వేల కోట్లు రూపాయలు ఖర్చు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులు పి.వి రమణ, దాము, వెంకటేష్, రామచంద్ర, మల్లికార్జున, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com